ఏఎస్‌రావునగర్ డివిజన్ పరిధిలో కూరగాయలు అమ్మే మహిళకు డమ్మీ ఈవీఎం చూపిస్తూ ఓటు అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, మహిపాల్‌రెడ్డి తదితరులు

పీర్జాదిగూడలో నిర్వహించిన భారీ ర్యాలీలో పాల్గొన్న మేయర్ వెంకట్‌రెడ్డితదితరులు

దమ్మాయిగూడ ప్రచారంలో భాగంగా పండ్ల దుకాణంలో ఓటు అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి

సంక్షేమాన్ని మరిచిన కాంగ్రెస్‌ను ఓడించండి..

బీజేపీ నేతల మోసపూరిత మాటలు నమ్మొద్దు

- చివరిరోజు హోరెత్తిన ప్రచారం
- పలు చోట్ల ఎమ్మెల్యేలు లక్ష్మారెడ్డి, మల్లారెడ్డి, అభ్యర్థి రాగిడి బైక్‌ర్యాలీ
- భారీగా పాల్గొన్న యువత, మహిళలు
- ఇంటింటికీ వెళ్లి ఓటు అభ్యర్థించిన శ్రేణులు

చిలుకానగర్‌లో బైక్‌పై ర్యాలీగా వెళ్తున్న ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి, ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్

ఘట్‌కేసర్‌లో బైక్‌ర్యాలీని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి

ఘట్‌కేసర్/మేడ్చల్ కలెక్టరేట్, మే 11 : బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని భారీ మోజార్టీతో గెలిపించాలని మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లా రెడ్డి ఓటర్లకు సూచించారు.దమ్మాయిగూడ మున్సిపాలిటీలో శనివారం బీఆర్ఎస్ నేత లతో కలిసి ప్రచారం నిర్వహించి కారు గుర్తుకు ఓటు వేయాలని ప్రజలకు కరపత్రాలను అంద జేశారు. ఈ సందర్భంగా మల్లారెడ్డి మాట్లా డుతూ నేడు యువత,రైతులు,మహిళలు కాంగ్రెస్ ప్రభుత్వంపై నమ్మకం కోల్పోయారని అన్నారు. బీఆర్ఎస్ హయాంలో జరిగిన అభి వృద్ధిని ప్రజలు మరిచిపోలేదని అన్నారు. మిషన్ కాకతీయ,భగీరథ,వంటి కార్యక్ర మాలు ప్రజలకు ఎంతో ప్రయోజనాన్ని చేకూ ర్చాయన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ అధ్య క్షులు తిరుపతి రెడ్డి, ప్రధాన కార్యదర్శి హరి గౌడ్, మున్సిపాలిటీ చైర్‌పర్సన్ ప్రణీత శ్రీకాంత్ గౌడ్, కౌన్సిలర్లు రమేష్ గౌడ్, వెంక టేష్,సుజత, నాయకులు సాయినాథ్‌గౌడ్, ఓర్సు రాము లు, భాస్కర్,నరహరిరెడ్డి, శ్రీని వాస్ గౌడ్, వీరేష్, తదితరులు పాల్గొ న్నారు.అదేవిధంగా ఘట్‌కేసర్‌లో స్థానిక యువతతో కలిసి ఎమ్మెల్యే మల్లారెడ్డి బైక్‌ర్యా లీని ప్రారంభించారు. అనంతరం ఘట్‌కేసర్ మం డలం కొర్రెముల్ గ్రామంలో బీఆర్ఎస్ నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం చేసి రాగిడి లక్ష్మారెడ్డిని గెలుపించాలని కోరారు. ఈ కార్యక్రమాల్లో ఘట్‌కేసర్ మున్సిపాలిటీ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, కొర్రెముల మాజీ సర్పంచ్ వెంకటేశ్ గౌడ్, మహిళలు, ప్రజలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కాప్రా: మల్కాజిగిరి గడ్డపై గులాబీ జెండా ఎగురడం ఖాయమని, బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి రాబోయే ఎన్నికల్లో ఘనవి జయం సాధిస్తారని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. శనివారం చివరి రోజు జరిగిన ఎన్నికల ప్రచారంలో భాగంగా కాప్రా డివిజన్ పరిధిలోని పలు కాలనీల్లో ఆయన స్థానిక బీఆర్ఎస్ నాయకులతో విస్తృతంగా పర్యటించి ఇంటింటా ప్రచారం నిర్వహిం చారు. ఈ నెల 13న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి రాగిడి లక్ష్మారెడ్డిని భారీ మెజా ర్టీతో గెలిపించాలని కోరారు. నాలుగు నెలల పాటు సాగిన కాంగ్రెస్ పాలన ఎలా ఉన్నదో అందరికీ తెలిసిందేననీ, బీఆర్ఎస్‌కు ఓటేసి కేసీఆర్‌కు అండగా ఉందామని ఆయన పిలుపు ఇచ్చారు. బీఆర్ఎస్ నాయకులు

గౌతంనగర్‌లో కార్పొరేటర్ మేకల సునీతతో కలిసి ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

భాస్కర్‌గౌడ్, కుమార్, కృష్ణాగౌడ్, రవీందర్ రెడ్డి, శివకుమార్, సాయిరాం, ఇందిరాగౌడ్, కార్యకర్తలు, మహిళానేతలు పాల్గొన్నారు.

ఉప్పల్: ఉప్పల్, చిలుకానగర్ డివిజన్‌లోని పలు ప్రాంతాల్లో రాగిడి లక్ష్మారెడ్డితో కలిసి ఉప్పల్ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి శనివారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు కాలనీల్లో పర్యటించి, కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. బీఆర్ఎస్ కార్యకర్తలు, నేతలతో కలిసి పాదయాత్ర చేశారు. అనంతరం భారీ బైక్‌ర్యాలీ చేపట్టి, ప్రజలకు అభివాదం చేస్తూ ముందుకుసా గారు. పలువురు నేతలు పాల్గొన్నారు.

చర్లపల్లి: ప్రజా సంక్షేమాన్ని విస్మరించిన కాంగ్రెస్, బీజేపీ పార్టీలను ఎన్నికల్లో ఓడించా లని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. 'ఏఎస్‌రావునగర్ డివిజన్ పరిధిలోని ఏఎస్‌రా వునగర్, కమలానగర్, మహేశ్‌నగర్, టీఎస్ఐ ఐసీ కాలనీ, జమ్మిగడ్డ తదితర ప్రాంతాల్లో మల్కాజిగిరి పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గెలుపు కోసం స్థానిక కార్పొ రేటర్ సింగిరెడ్డి శిరీషాసోమశేఖర్‌రెడ్డి, బీఆర్ ఎస్ డివిజన్ అధ్యక్షుడు కాసం మహిపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో బూత్‌లవారీగా ఇంటింట ప్రచా రాన్ని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమలు కానీ హామీలను గుప్పించి అధికారం లోకి వచ్చిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజ లకు చేసిందేమీలేదన్నారు. కాంగ్రెస్, బీజేపీల మోసపూరిత మాటలు నమ్మి మోసపోవద్దని, గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో చేసిన అభివృద్ధి, సంక్షేమాన్ని చూసి కారు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రధాన కార్యదర్శి కుమార్‌స్వామి, నాయకులు బాల్‌రాజు, మణెమ్మ, లక్ష్మీనారాయణ, రహీం, శిరీషారెడ్డి, రహీం, శోభారాణి, శ్రీనివాస్‌రెడ్డి, ప్రభు, దాసు, గిరి, రాజిరెడ్డి, హరినాథ్‌రెడ్డి, రాజు, తిరుమల్లయ్య, రమేశ్‌చారి, ఆనంద్‌చారి, శ్రీని వాస్, పాషా, దుర్గా, సత్యమ్మ, నీరజ, మాలతి, సరిత, మౌనిక, కవిత, సంధ్య, రామ తులసీ, జనార్దన్, సుదర్శన్, సతీష్, బాల్ రాజు, సురేందర్ పాల్గొన్నారు.

చర్లపల్లి డివిజన్ పరిధిలోని పెద్ద చర్లపల్లి, పుక్కట్‌నగర్, ముస్లీం బస్తీ, ఎస్సీ బస్తీ తదితర ప్రాంతాల్లో బీఆర్ఎస్ నాయకులు మహేశ్ గౌడ్ ఆధ్వర్యంలో ఇంటింట ప్రచారం నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో నాయ కులు కనకరాజుగౌడ్, రాజేశ్వర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, శివకుమార్‌గౌడ్, ఆనం ద్‌రాజుగౌడ్, జయకృష్ణ, గిరిబాబు, అనిల్, అనిల్‌కుమార్, సురేశ్, శ్రావ ణ్‌కుమార్, రమేశ్, వెంకటేశ్‌గౌడ్, రఫీక్, నర్సింహ, శ్రీకాంత్‌రెడ్డి, రెడ్డినా యక్, వేణుగోపాల్‌రెడ్డి, కనకయ్య, రాఘవరెడ్డి, మధు,మహిళలు తదిత రులు పాల్గొన్నారు.

మల్కాజిగిరి: పార్లమెంట్‌లో మన సమస్యలపై గళమెత్తే బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డికి ఓటు వేసి గెలిపించాలని ఎమ్మెల్యే మర్రి రాజశే ఖర్ రెడ్డి ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. శని వారం బోయిన్‌పల్లిలోని క్యాంప్ కార్యాలయలో ఎమ్మెల్యే మర్రి మాట్లా డుతూ గతంలో ఎంపీగా ఎంపికైన రేవంత్‌రెడ్డి మల్కాజిగిరి ప్రజలను రైల్వే చక్రబంధం నుంచి విముక్తి కల్పించకపోవడం సోచనీయమని అన్నారు. అధికారంలో ఉన్న బీజేపీ ఎంపీలు రైల్వే గేట్ల వద్ద ఆర్‌ఓబీలు, ఆర్‌యూబీల గురించి పట్టించుకున్న పాపాన పోలేదని అన్నారు. కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలని ప్రజలను మభ్యపె ట్టారని, బీజేపీ, కాంగ్రెస్ దొందుదొందేనని అన్నారు. ఓటరు తప్పకుండా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని, విజ్ఞతతో ఓటు వేయాలని కోరారు.

నేరేడ్‌మెట్: గౌతంనగర్ డివిజన్‌లో శని వారం మల్కాజిగిరి ఎమ్మె ల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, కార్పొరేటర్ మేకల సునీతా రాముయా దవ్‌తో కలిసి ఇంటింటికీ తిరుగుతూ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డికి ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ ప్రచారం నిర్వహించారు. ఈకార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రాముయా దవ్ తదితరులు పాల్గొన్నారు.

ఆశీర్వదించండి..అండగా ఉంటా..

హబ్సిగూడలో రాగిడి లక్ష్మారెడ్డి పాదయాత్ర

హబ్సిగూడ ప్రచారంలో ప్రజలకు అభివాదం చేస్తున్న ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి

ఉప్పల్, మే 11 : ప్రజలకు సేవచేసే అవకాశం కల్పించాలని, ఓటు వేసి ఆశీర్వ దించాలని మల్కాజిగిరి పార్లమెంట్ బీఆర్ ఎస్ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి అన్నారు. కారు గుర్తుకు ఓటు వేయాలని, మీకు అండగా ఉంటానని కోరారు. ఈ మేరకు ఉప్పల్ హబ్సిగూడలో శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గాంధీగి రిజనబస్తీలో పర్యటించి, ఓటు వేయాలని అభ్యర్థించారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం గతంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరిస్తూ, కాంగ్రెస్‌ప్ర భుత్వ వైఫల్యాలను వివరిస్తూ ప్రచారం కొనసాగించారు. ప్రజల కోసం పనిచేసేవా రికి సమాజం అండగా ఉంటుందని నిరూ పించుకోవాలన్నారు. కాంగ్రెస్, బీజేపీ మాటలను నమ్మి మోసపోవద్దని, తెలం గాణ ప్రజల సత్తా చూపాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నేతలు, కాలనీ వాసులు, అభిమానులు పాల్గొన్నారు.

అడ్మిషన్లు మొదలైనవి
విశాలమైన భవనంలో చక్కని తరగతి గదులు
ప్రయోగశాలలు, లైబ్రెరీ, క్రీడామైదానం
బాల బాలికలకు వేర్వేరు హాస్టళ్ల సౌకర్యంతో
చక్కటి వాతావరణంలో క్రమశిక్షణకు మారు పేరైన
నల్లమల్లారెడ్డి జూనియర్ కాలేజ్
BiPC | M.P.C | M.E.C | C.E.C
డే-కం-రెసిడెన్షియల్ లో
నాణ్యమైన విద్యకోసం చేరండి, చేర్పించండి
ఇంటర్ పాఠ్యాంశాల బోధనతో పాటు
IIT / NEET / JEE మరియు EAPCET కోచింగ్
ఘట్‌కేసర్ మరియు ఉప్పల్ ప్రాంతాలకు బస్ సౌకర్యం కలదు
NALLA MALLA REDDY JUNIOR COLLEGE
DIVYANAGAR, Near Narapally at 16th KM from Hyderabad to Warangal Highway, Ghatkesar Mandal, Medchal Dist. 500088
Call: 8497999904/05, 9133377095/96

మేడ్చల్ పట్టణంలోని రాఘవేంద్రనగర్ కాలనీలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ భద్రారెడ్డి

జవహర్‌నగర్‌లోని 27వ డివిజన్ కార్పొరేటర్ శ్రీవాణిశ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రచారం

మల్లాపూర్ డివిజన్‌లో టీ తాగుతూ ప్రచారంలో పాల్గొన్న కార్పొరేటర్ దేవేందర్‌రెడ్డి

మీర్‌పేట్ హెచ్‌బీకాలనీ డివిజన్ ఇందిరనగర్‌లో కార్పొరేటర్ ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ జి. శ్రీనివాస్‌రెడ్డితో ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

ఆఖరి రోజు ఎన్నికల ప్రచారంలో భాగంగా కాప్రా డివిజన్‌లో ఓ హోటల్ వద్ద పూరీల తయారీలో నిర్వాహకుడికి సహాయపడుతున్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

బోడుప్పల్ చెంగిచర్లలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నేత రవిగౌడ్ తదితరులు

మూడో విడుత ఈవీఎంల ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి

మేడ్చల్, మే11(నమస్తే తెలంగాణ): మల్కాజిగిరి పార్లమెంట్ ఎన్నికల నిర్వహ ణలో భాగంగా మూడో విడుత ఈవీఎంల ర్యాండమైజేషన్ పక్రియను కలెక్టరేట్‌లో సాధారణ ఎన్నికల పరిశీలకురాలు, ఎంఎస్ ప్రియాంక శుక్లా, జిల్లా ఎన్నికల అధికారి, కలె క్టర్ గౌతమ్ చేపట్టారు. ఎన్నికల నిబంధనల మేరకు పారదర్శకంగా ఏన్ఐసీ స్టాఫ్‌వేర్ విని యోగిస్తూ ఆన్‌లైన్‌లో పోలింగ్ సిబ్బందికి సంబంధించిన మూడో విడుత ర్యాండమైజే షన్ పక్రియను పూర్తి చేశారు.ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి గౌతమ్ మాట్లా డుతూ మేడ్చల్, మల్కాజిగిరి, కుత్బుల్లా పూర్, కూకట్‌పల్లి, ఉప్పల్ నియోజకవర్గా లకు సంబంధించి మొత్తం 2425 పోలింగ్ కేంద్రాలకు సంబంధించి ర్యాండమైజేషన్ ద్వారా సిబ్బందిని ఎంపిక చేశామనారు. ఐదు నియోజకవర్గాలకు గాను 2860 బృందాలను ఎర్పాటు చేశామన్నారు. 2425 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని వీటికి ప్రిసై డింగ్ సహాయ ప్రిసైడింగ్, ఓపీఓలను కేటా యించామనారు. ఈ కార్యక్రమంలో అద నపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి, డీఆర్వో హరి ప్రియ తదితరులు పాల్గొన్నారు.



ర్యాండమైజేషన్ పక్రియలో ఎన్నికల సాధారణ పరిశీలకురాలు ప్రియాంక శుక్లా, కలెక్టర్ గౌతమ్

రైల్వే పెన్షనర్స్ సమావేశం

నేరేడ్‌మెట్, మే 11: సఫిల్‌గూడ రైల్వే పెన్షనర్స్ అసో సియేషన్ ఆధ్వర్యంలో శనివారం సమావేశం ఏర్పాటు చేశారు. సఫిల్‌గూడ రైల్వే పెన్షనర్స్ కార్యాలయంలో అధ్యక్ష, కార్యదర్శి గురునాథ్ కే. నారాయణ ఆధ్వ ర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నేషనల్ ప్రెసిడెంట్ ఆఫ్ పెన్షనర్స్ అసో సియేషన్ ఆఫ్ రైల్వే ఆర్‌వీఎస్ రాఘవరావు హాజర య్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏప్రి ల్‌లో పెన్షనర్స్‌కు కొన్ని బ్యాంక్‌లు డీఏ ఎరియర్స్ ఆల స్యంగా ఇస్తున్నాయని, 65 సంవత్సరాలు నిండిన వారికి పెన్షన్ అందజేయాలని కోరుతున్నారని, ప్రతి సంవత్సరం మెడికల్ క్యాంపు పెట్టి పెన్షనర్స్‌కు మెడికల్ చెకప్ చేయించాలని కోరారు. అనంతరం సీనియర్ రిటైర్డ్ పెన్షనర్ శంకర్‌రావును ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బికే సింగ్, విద్యాసాగర్‌రావు, సనత్, పుల్లారెడ్డి శ్రీసనత్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీదేవికి ఉస్మానియా డాక్టరేట్

మల్కాజిగిరి, మే 11: మల్కా జిగిరి సర్కిల్ దీన్‌దయాళ్‌నగర్‌కు చెందిన జక్కినబోయిన శ్రీదేవికి ఉస్మానియా యూనివర్సిటీ నుంచి డాక్టరేట్ పొందారు. ' ఏ స్టడి ఆన్ ది ఇంపాక్ట్ ఆన్ డిజిటల్ స్టోరీ టెల్లింగ్ ఆన్ అకాడమిక్ అచీవ్‌మెంట్ ఇన్ బయోలాజికల్ సైన్స్ అమోంగ్ సెకం డరీ స్కూల్ స్టూడెంట్స్ 'అనే అంశంపై అధ్యయనం చేసిన శ్రీదేవి డాక్టరేట్ పొందారు.

ఓటు హక్కు విలువైనది

జవహర్‌నగర్, మే 11: ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు విలువైనదని, స్వేచ్ఛా యుత వాతావరణంలో ఓటును వేయాలని జవహర్‌నగర్ కుషాయిగూడ ఏసీపీ మహేశ్ సూచించారు. శనివారం జవహర్‌నగర్ కార్పొరేషన్ బాలాజీనగర్‌లో జవ హర్‌నగర్ ఎస్‌హెచ్‌వో నాగరాజు ఆధ్వర్యంలో కేంద్ర బలగాలతో కవాతు కార్య క్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏసీపీ మహేశ్ హాజర య్యారు.కార్యక్రమంలో డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, అడ్మిన్ ఎస్సై ఇద్రీస్‌అలీ, ఎస్సై అనిల్‌కుమార్‌యాదవ్, కేంద్రబలగాలు, జవహర్‌నగర్ పోలీసులు పాల్గొన్నారు.

బాలాజీనగర్‌లో కేంద్ర బలగాలతో కవాతు

మాజీ ఎమ్మెల్యే చింతల కనకారెడ్డికి ఘన నివాళి



అల్వాల్ డివిజన్ పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే చింతల కనకారెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న నాయకులు

మల్కాజిగిరి, మే 11: ప్రజా సంక్షేమానికి దివంగత మాజీ ఎమ్మెల్యే చింతల కనకారెడ్డి కుటుంబం అంకితమైందని అల్వాల్ డివిజన్ కార్పొరేటర్ చింతల శాంతిశ్రీనివాస్ రెడ్డి అన్నారు. శనివారం అల్వాల్ డివిజన్ పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే చింతల కన కారెడ్డి ఐదో వర్ధంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలవేసి ఘనంగా నివాళుల ర్పించారు. ఈ కార్యక్రమంలో చింతల శ్రీని వాస్ రెడ్డి, లడ్డు, మల్లేష్ గౌడ్, రాజు, సురేష్, ప్రేమ్‌కుమార్, చంద్రశేఖర్, శ్రీనివాస్, సురేం దర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలి

మేడ్చల్, మే 11 : ఓటు హక్కును ప్రతి ఒక్కరూ వినిగించుకోవాలని ఏబీవీపీ జల్లా కన్వీనర్ నగేశ్ అన్నారు. మేడ్చల్ శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 13వ తేదీన జరుగుతున్న పార్లమెంట్ ఎన్నికల్లో ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరూ విధిగా ఓటు వేయాలన్నారు. పోలింగ్ రోజు సెలవు రోజుగా భావించకుండా అతి ముఖ్యమైన రోజుగా భావించాలన్నారు.